ప్రజాశక్తి

శుక్రవారం 14 ఏప్రిల్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

గుడివాడ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

వైసిపి సైకోలను చిత్తుగా ఓడించాలి

- నవరత్నాలు కాదు నవ మోసాలు
- గుడివాడ సభలో చంద్రబాబు

ప్రజాశక్తి-గుడివాడ

రాబోయే ఎన్నికల్లో వైసిపి సైకోలను చిత్తుచిత్తుగా ఓడించాలని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా గుడివాడలోని కోదండ రామయ్య ఇంజనీరింగ్, పాలిటెక్నికల్ కళాశాలలో గురువారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో సిఎం జగన్ ప్రవేశపెట్టి నవరత్న పథకాలు కాదనీ, నవ మోసాల పథకాలని విమర్శించారు. హైదరాబాద్ కంటే గొప్ప రాజధాని నగరంగా అమరావతిని తయారు (మిగతా 6లో)

నదిలో ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి 2

నేడు సిపిఎం - సిపిఐ ప్రచార భేరి ప్రారంభ సభ

- విజయవాడలో బైక్ ర్యాలీ
- హాజరుకానున్న ప్రకాష్ కరత్, బినయ్ విశ్వం

ప్రజాశక్తి-విజయవాడ: "ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం! దేశాన్ని కాపాడుకుందా!!"

నినాదంతో ఈనెల 14 నుండి 26వ తేదీ వరకు ప్రచార భేరి నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సిపిఎం - సిపిఐ ఆధ్వర్యాన జరిగే ఈ ప్రచార భేరీలో భాగంగా శుక్రవారం ఉదయం 11 గంటలకు గవర్నరుపేట రాఘవయ్య పార్కు సమీపంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లో ప్రచార భేరీ ప్రారంభ సభ జరుగుతుందని తెలిపారు. ముందుగా ఉదయం 9 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద నుండి ఎంబివికె వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం జరిగే ప్రచార భేరీ ప్రారంభ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్, సిపిఐ జాతీయ కార్యదర్శి బినయ్ విశ్వం హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాశీనాథ్, కోటేశ్వరరావు పిలుపునిచ్చారు.

వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి -కంచికచర్ల : కంచికచర్ల మండలం కీసర గ్రామ సమీపంలో ఇన్వెంట కెమికల్స్ వద్ద జాతీయ రహదారిపై మంగళవారం టీవీఎస్ పై వెళ్తున్న వ్యక్తిని,కారు వెనుక నుండి ఢీకొన్న ఘటన ఈ ఘటనలో ఒక వ్యక్తి మతి చెందారు. పెనుగంచిప్రోలు మండలం శివాపురం గ్రామానికి చెందిన ఎం వెంకయ్య(55) అక్కడికక్కడే మతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు..

నందిగామలో చోరీ

- బంగారం, నగదు మాయం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలోని నెహ్రూనగర్ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం వెనుక వైపు ఉన్న ఇంటిలో గురువారం పట్టపగలు చోరీ జరిగింది. రేషన్ డీలరు సింగ్ గృహంలో ఎవ్వరూ లేని సమయంలో ఇంటికి తాళం వేసి ఉండగా, గుర్తు తెలియని వ్యక్తులు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో తాళం పగలు కొట్టి ఇంట్లో చొరబడి సామాన్లు చిందర వందర చేసి బీరువాలో ఉన్న విలువైన బంగారు అభరణాలు,నగదు చోరీచేశారు.సుమారు 9 లక్షలు రూపాలయు విలువైన బంగారు ఆభరణాలు,నగదు మాయం అయినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నందిగామ సిఐ కె.సతీష్ సంఘటన ప్రదేశానికి చేరుకుని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ ద్వారా ఏరియా ప్రదేశాలను పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మొక్కలను పెంచాలి

ప్రజాశక్తి-గంపలగూడెం : పచ్చని మొక్కలతోనే విద్యార్థులకు ఆరోగ్యకరమని గంపలగూడెం తహసిల్దార్ బాలకష్ణారెడ్డి, ఎంపీడీవో వైపిరెడ్డిలు తెలిపారు. గురువారం కొత్తపల్లి హెచ్ డబ్ల్యు ప్రాథమిక పాఠశాలను సందర్శించి పరిశీలించారు. మొదటగా విద్యాశాఖఅధికారి సోమశేఖర్ విద్యార్థుల ప్రతిభ, పాఠశాల రికార్డుల తనిఖీ నిర్వహించి సంతృప్తిచెందారు. అనంతరం హెచ్ఎం కొంగల వెంకటేష్ ద్వారా పాఠశాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాంగణంలో మొక్కలనునాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మొక్కలు అత్యంత ఆరోగ్యానికి శ్రేయస్కారమన్నారు. కార్యక్రమంలో సి ఆర్ పి కే వెంకటేశ్వరరావు, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

'మా నమ్మకం నువ్వే జగనన్న'

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలవాలని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పట్టణంలోని 10వ సచివాలయ పరిధిలో 20 వార్డు ముక్యాల సెంటర్, బ్రాహ్మణ బజార్ నందు బుధవారం రాత్రి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్తూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివరిస్తూ గహ యజమానుల అనుమతితో ఇంటి గోడలకు, సెల్ ఫోన్లకు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్ బాజి, కో ఆప్షన్ సభ్యులు మరీయ సచివాలయ కన్వీనర్ మంగు చైతన్య శర్మ, మండల సోషల్ మీడియా కన్వీనర్ తటకనూరి శ్రీనివాసబ్రహ్మం, వేముల నాని, గహ సారథులు కుమ్మరికుంట్ల సాయిబాబా, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం :** మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాదు సూచనల మేరకు కొండపల్లి మున్సిపాలిటీ 26వ డివిజన్ శ్రామిక నగర్ (కొత్తగేటు) నందు నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కేసనపల్లి నవీన్ కుమార్, చల్లా శ్రీను,వాలంటీర్లు బి అశ్విని, బత్తుల నాగలక్ష్మి, గుంజ బేబి, గహసారథులు గుండపు రాజేష్, సంపంగి దుర్గాభవాని , స్వప్న, వేముల నరసింహ పాల్గొన్నారు.

నదిలో ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి

- పరిటాలలో విషాద ఛాయలు

ప్రజాశక్తి-కంచికచర్ల : కృష్ణానదిలో సరదాగా ఈతకు దిగిన ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన సంఘటన మండలంలోని పరిటాల గ్రామంలో విషాదాన్ని మిగిల్చింది. పాఠశాలకు శెలవు కావటంతో మధ్యాహ్నం వరకు ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో గడిపిన ఇద్దరు పిల్లలు సాయంత్రానికి కష్ణానదిలో మునిగి మతి చెందారనే వార్త ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. సేకరించిన సమాచారం మేరకు కంచికచర్ల మండలం పరిటాల గ్రామం లో ముస్లిం ఏరియా కు చెందిన షేక్ షాకీర్ (14). పఠాన్ షాహిద్ (13) ఇద్దరు పరిటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 8 వ తరగతి చదువుతున్నారు. గురువారం పరిటాల హైస్కూల్ ల్లో 10 వ తరగతి పరీక్షలు ఉండటం వల్ల మిగతా క్లాసులు చదివే విద్యార్థులకు పాఠశాల శెలవు ఇచ్చారు. ఉదయం నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇద్దరు వారి, వారి ఇళ్ళల్లో కుటుంబ సభ్యులతో గడిపారు. కొద్దిసేపటి తర్వాత ఈ ఇద్దరి తో పాటు మరో స్నేహితుడు నాగుల్ మీరా తో కలిసి ముగ్గురు మండల పరిధిలోని, పరిటాల కు 5 కిలో మీటర్ల దూరంలో గల గని ఆత్కూరు వద్ద కష్ణానది వద్దకు వెళ్ళారు. కృష్ణానది లో నీటి పాయ ఉన్న ప్రాంతం వరకు వెళ్ళి కాసేపు ఆడుకున్నారు. మధ్యాహ్నం దాటాక

సరదాకోసమంటూ షాకీర్, షాహిద్ లు నీటిపాయలోకి దిగారు. అయితే ఇసుక తవ్వకాలు జరిపిన ప్రదేశం కావటంతో ఇద్దరికీ కాలు ఆనక గల్లంతయ్యారు. ఒడ్డున ఉన్న నాగుల్ మీరా ఈ విషయం గమనించి, కేకలు వేశాడు. దీంతో చుట్టుపక్కల వారు వచ్చి గల్లంతైన ఇద్దరు విద్యార్థులను బయటకు తీశారు. ఇద్దురు కొన ఊపిరితో ఉండటంతో హుటాహుటిన కంచికచర్ల లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఇద్దరికీ పైల్స్ రేటు సరిగా లేదని పరీక్షించిన వైద్యులు, మెరుగైన చికిత్స నిమిత్తం 108 లో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికి మతి చెందినట్లు ప్రకటించారు.. విషయం తెలుసుకున్న వెంటనే నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు నందిగామ ఆసుపత్రి విద్యార్థులు మత దేహాలను పరిశీలించారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పరిటాలలో విషాద ఛాయలు

కష్ణానది సరదాగా ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మతి చెందడంతో మండలం లోని పరిటాల గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. ఉదయం నుండి సరదాగా ఆడుకున్న పిల్లలు అంతలోనే కష్ణా నది లో మునిగి మతి చెందారని తన విషయం కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేక పోతున్నారు. ముస్లిం ఏరియా కు చెందిన ఇద్దరు విద్యార్థుల కుటుంబాలు రెక్కాడితే డొక్కాడని పరిస్థితి. వీరు కుటుంబం పరిటాలలో సైకిల్ కు పంచర్లు వేస్తూ జీవనం సాగిస్తున్నారు. రంజాన్ ఉపవాస మాసంలో మరో వారం రోజుల్లో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకుందామని కుటుంబ సభ్యులు అన్ని సిద్ధం చేస్తున్న సమయంలో ఆ కుటుంబాల్లో చదువుకునే పిల్లలు చనిపోవటం అందరినీ కలచివేసింది.

రోడ్డు నిర్మాణ పనులు పూర్తి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని మైలవరం - విస్సన్నపేట మధ్య ఆర్ అండ్ బీ రహదారి మద్దులపర్వ గ్రామం వద్ద తారు రోడ్డు నిర్మాణం పూర్తయింది. గత కొంతకాలంగా ఇక్కడ రోడ్డు పాడైపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతూ ఉండేది .దీంతో స్థానిక జెడ్పిటిసి సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి... మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాదుతో చర్చించి 25 లక్షల రూపాయలు మంజూరు చేయించడంతో చకచకా పనులు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా పాలంంకి విజయ భాస్కరరెడ్డి మాట్లాడుతూ నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదుకు కృతజ్ఞతలు తెలిపారు.

సాయం అందిస్తున్న ఎంఎల్ఎ ఉదయభాను

ఈద్గా మెట్ల నిర్మాణానికి సాయం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గా మెట్ల నిర్మాణం, రంగులకు శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను 50,000 వేల రూపాయలను గురువారం ఈద్గా చైర్మన్ మొహిద్దీన్ కి వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్, ఈద్గా వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అలీ, ప్రభుత్వ ఆస్పటల్ అభివద్ధి కమిటీ సభ్యులు అక్బర్ ఖాన్, రిటైర్డ్ ఎన్ఎస్పి సైదా, వైఎస్ఆర్సిపి నాయకులు ముజీబ్, పాషా పాల్గొన్నారు.

మంగొల్లులో 'ఇదేం కర్మ'

ప్రజాశక్తి-వత్సవాయి : వైయస్సార్ ప్రభుత్వ హయాంలో గ్రామ అభివద్ధి కుంటుపడిందని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అన్నారు. మండలంలోని మంగోల్లు గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తెదేపా నేతలతో కలిసి గ్రామంలో పర్యటించి ప్రజలు సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.గ్రామంలో కోటి సెంటర్ నందు తెలుగుదేశం పార్టీ అభిమానులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు గ్లాసులు పంపిణీ

ప్రజాశక్తి గంపలగూడెం : ఇటీవల జగనన్న గోరుముద్దుల భాగంగా విద్యార్థిని విద్యార్థులకు రాగిజావ అందజేస్తున్న విషయం తెలిసింది. అందులో భాగంగా రాగి జావా అందించేందుకు అవసరమైన స్టీల్ క్లాసులను ప్రభుత్వమే సరఫరా చేస్తున్నట్లు స్థానిక విద్యాశాఖ అధికారి బి సోమశేఖర్ నాయక్ తెలిపారు. ఈ మేరకు గురువారం నాడు న 4934 గ్లాసులు వచ్చినట్లు వివరించారు. ఒకటి నుండి పది తరగతుల వరకు విద్యార్థులకు ఈ గ్లాసులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మైలవరం : స్థానిక ఎల్‌బిఆర్‌సిఈ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎల్‌బిఆర్‌సి ఎదురుగా చలివేంద్రాన్ని గురువారం కళాశాల వయసు ప్రిన్సిపల్ డాక్టర్ కె హరినాధ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి శివ, హరిప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ కే అప్పారావు, ప్రెసిడెంట్ జి. శ్రీనివాసరెడ్డిలు విద్యార్థులను అభినందించారు.

భానుడి భగభగలు

ప్రజాశక్తి-కంచికచర్ల : ఎన్టీఆర్ జిల్లాలో గురువారం ఎండ తీవ్రతకు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. కంచికచర్ల, నందిగామ, మైలవరం, విజయవాడ తదితర ప్రాంతాల్లో అత్యధిక ఉష్ణోగ్రత 42 డిగ్రీలు నమోదయింది. ఏప్రిల్ రెండో వారంలోనే 40 డిగ్రీల దాటి ఉష్ణోగ్రతలు నమోదవుతూ ఉండటంతో వద్ధులు, పిల్లలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. గుంటూరు ఉదయం 9 గంటల నుండి ఎండ తీవ్రతకు వేడి పుట్టింది. మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల వరకు వెచ్చటి వడగాలి వీసింది. దీంతో ప్రజలు బయటకు రావటానికి అల్లాడిపోయారు. మధ్యాహ్నం సమయంలో జనం బయటకు రాలేదు.

భూసారపరీక్షలపై అవగాహన కల్పించాలి

తిరువూరులో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -తిరువూరు : గ్రామాలలో రైతులకి భూసార పరీక్ష ఉపయోగాలపై అవగాహన కల్పించాలని వ్యవసాయ మండల అధికారిణి (ఎఓ) పి.పద్మ గ్రామ వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. భూ పరీక్ష శిక్షణా వారంలో భాగంగా రైతు భరోసా కేంద్రాలలో పనిచేస్తున్న గ్రామ వ్యవసా య సిబ్బందికి భూసార పరిరక్షణ, మట్టి నమూనా సేకరణపై తిరువూ రులోని మండల వ్యవసాయ కార్యా లయంలో ఎడిఎ జీ.కెనడి ఆధ్వర్యం లో మండలస్థాయి శిక్షణా కార్యక్రమం గురువారం జరిగింది. ఈసందర్భంగా ఎఓ మాట్లా డుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాలకు అనుగుణంగా సిఫా ర్స్ చేసిన ఎరువులు వాడటం ద్వారా ఖర్చు తగ్గించుకోవడమేకాకుండా నేల ఆరోగ్యాన్ని కూడా కాపాడవచ్చని తెలి పారు. భూసార పరీక్ష ఉపయోగాలు, మట్టి పరీక్షకు శాంపిల్ కలెక్ట్ చేసే పద్ధతి నేర్చుకున్నారని తెలిపారు. ఈకార్యక్ర మంలో మండలంలోని అన్ని రైతు భరో సా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** మండలంలోని చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం భూసార పరీక్ష శిక్షణ వారంలో భాగంగా గ్రామస్థాయి వ్యవసాయ అధికారులకు మట్టి నమూనాల సేకరణ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు తప్పనిసరి చేయించుకునేలా అవగాహన కల్పించాలని గ్రామస్థాయి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. రైతులు భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడుకోవాలని, పచ్చిరోట ఎరువులు, సేంద్రియ ఎరువులు వాడి భూసార ఫలితాలను బట్టి అవసరమైన మేర మాత్రమే ఎరువులు వాడి అధిక దిగుబడి వచ్చేలా చూడాలని తెలిపారు. అనంతరం క్షేత్రస్థాయిలో మట్టి నమూనలను సేకరించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఏడిఏ శ్రీనివాసరావు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శివప్రసాద్, రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మి, అర్ బి కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

18 ఏళ్ల నిండినవారు ఓటరుగా నమోదు కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల ఎల క్టోరల్ రోల్ అధికారులను (ఈఆర్వోలను) ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల అధికారి ఎంకె మీనా గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితాలలో మార్పులు చేర్పులు, ఓటర్లకు ఫోటో గుర్తింపు కార్డులు ముద్రణ, పంపిణీ, ఎన్నికల పిటిషన్ల పరిష్కారం, ఓటర్ల జాబితాలపై క్లెయిములు అభ్యంతరాలు వాటి పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ బంగ్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్నారు. జిల్లాలో 2023 ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం తుది జాబితా ప్రకారం 14,61,634 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో కొత్తగా నమోదైన ఓటర్లకు సంబంధించి 38 వేల ఫోటో గుర్తింపు కార్డులు ముద్రించి పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించి, ఓటర్ల జాబితాలలో క్లెయిములు, అభ్యంతరాలు సంబంధించి ఫారం 6 జిల్లాలో 15,620 వచ్చాయని వాటిలో 10680 పరిష్కరించినట్లు, ఫారం-7లో 19,170 వచ్చాయని వాటిలో 17,143 పరిష్కరించినట్లు, ఫారం-8లో 8,474 వచ్చాయని వాటిలో 5,766 పరిష్కరించినట్లు తెలిపారు. పెండింగ్ క్లెయిములు సత్వరమే పరిష్కరించాలన్నారు. బిఎల్ఓ లందరూ నిర్దేశించిన 1 నుండి 7 వరకు రిజిస్టర్లు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, వివిధ అసెంబ్లీ నియోజక వర్గాలకు ఈఆర్వో లుగా ఉన్న ఆర్డీవోలు పద్మావతి, ఐ కిషోర్, డీఎస్ఓ పార్వతి, ముడ విసి రాజ్యలక్ష్మి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ విభాగం సూపర్నెంట్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

రేపటి నుంచి చేపల వేట నిషేధం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ఈనెల 15 నుండి జూన్ 14 వరకు సముద్రములో 61 రోజుల పాటు యాంత్రిక నవల (మెకనైజ్డ్ మరియు మోటరైజ్డ్ బోట్లు) చేపల వేట నిషేధాన్ని అమలుపరచనున్నట్లు జిల్లా మత్య శాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే బోటుకు రూ.5,000 జరిమానా, బోటులోని చేపలను స్వాధీనం చేసుకొని బహిరంగ వేలం వేసి సదరు సొమ్మును ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం, వేట నిషేధ భృతి, ఆయిల్ సబ్సిడీ, బోట్ లైసెన్స్ రద్దు లతో పాటు కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే వేట నిషేధ భృతిని అర్హులైన మత్స్య కారులకు అందజేయుటకుగాను ఈ నెల 17 తేదీన బోటులను కళాసీలతో సహా ఫోటోలు తీయించుకోవాలన్నారు. బోటు యజమానులు ఎన్యూమరేషన్ సమయంలో ఒరిజినల్ బోటు రిజిస్ట్రేషన్, లైసెన్స్ లు చూపాలన్నారు. వేట నిషేధ భృతికి అర్హులైన వారందరూ ఆధార్ కార్డు, రైస్ కార్డు మరియు బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ కాపీలు తప్పనిసరిగా అందించాలన్నారు. అలాగే ఒరిజినల్స్ చూపాలన్నారు.

జ్యూట్, క్లాత్ బ్యాగుల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నంలోని పట్టాభి ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నందు యూనియన్ బ్యాంక్ మరియు భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో జ్యూట్ బాగ్స్ మరియు క్లాత్ బాగ్స్ శిక్షణ నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. కేవలం 13 రోజుల్లో నేర్పించి, బ్యాంక్ లోన్ సదుపాయాన్ని సమకూర్చగ లమని, ఈ నెల 17 నుండి శిక్షణ ప్రారంభిస్తున్నామని, ఉచితంగా భోజనం, మరియు హాస్టల్ వసతి కూడా కలదన్నారు. శిక్షణ పొందగోరు వారు వెంటనే మీ పేరు మెసేజ్ ద్వారా గాని ఫోన్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా గాని నమోదుచేసుకోగలరని ఆయన కోరారు.

రోడ్డు విస్తరణ పనులు పరిశీలన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ నగర పంచాయతీ పరిధిలో జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులను మున్సిపల్ కమిషనర్ ఎస్.జయరామ్ గురువారం పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు. రోడ్డు పనులు సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మెయిన్ రోడ్డు, గాంధీ సెంటరు, రామన్నపేట రోడ్డు, చందర్లపాడు రోడ్డులో జరుగుతున్న ఎర్త్ వర్కు పనులు పరిశీలించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఎఇ ఫణి శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఝాన్సీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. గురువారం ఉదయం నాల్గవ వార్డులో పర్యటించి ప్రజలు సమస్యలు తెలుసుకున్నారు.

కృష్ణాపురంలో 'ఫ్యామిలీ డాక్టర్' సేవలు

ప్రజాశక్తి-కోడూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోడూరు గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఇంకొల్లు మురళీకృష్ణ అన్నారు. అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో కొనసాగుతున్న 104, ఫ్యామిలీ డాక్టర్ విధానంతో కూడుకున్న శిబిరాన్ని కోడూరు గ్రామ శివారు కష్ణాపురంలో గురువారం ఉప సర్పంచ్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామాల్లో మారుమూల ప్రాంతాలకు సైతం ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ప్రభుత్వ వైద్యాధికారులను సిబ్బందిని పంపించి వైద్య సేవలు అందించడం గొప్ప విషయమని ఉప సర్పంచ్ అన్నారు. కుటుంబ వైద్య విధానాన్ని, 104 వైద్య శిబిరాన్ని గ్రామస్తులు ఆదరించాలని వైద్యాధికారిణి మౌనిక కోరారు. కష్ణాపురం, నరసింహపురం గ్రామాల్లో నిర్వహించిన వైద్య శిబిరంలో 55 మంది రోగులను పరీక్షించి బిపి, షుగర్ వ్యాధులకు నెలకు సరిపడ మందులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ ధనలక్ష్మి, మోహన్రావు, అరబిందో కంపెనీ ప్రతినిధులు డీఈఓ కోట ధరణిజ, సిబ్బంది ఏ.శ్రీనివాసరావు, కోడూరు పిహెచ్సి ఎమ్మెల్ హెచ్ పి.శిరీష, ఏఎన్ఎం మీనా కుమారి, ఆశ కార్యకర్త రత్నబాయమ్మ, గ్రామ వాలంటీర్లు వి.రాజేశ్వరి, డి. అరుణాలు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై శిక్షణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలా లలో మండల స్థాయిలో రైతు భరోసా కేంద్ర ఇంచార్జ్ లకు భూసారా పరీక్ష దాని ఆవశ్యకత, తీసే విధానం పై ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం మండలం లో మేకవానిపాలెం ఆర్బీకేలో మండలంలోని విఏఏలకు గురువారం శిక్షణ ఇచ్చారు. ప్రతి ఆర్బీకే నుండి రైతుల వద్ద నుండి మట్టి నమూనాలు సేకరించి, సేకరించిన ప్రదేశం జియో టాగింగ్ చేసి పరీక్ష కోసం పంపి, పరీక్ష ఫలితాలు వారికి సమాచార రూపంలో సెల్ ఫోన్‌కి, అలానే పరిక్ష ఫలితం కార్డ్ వారికి అందచేయాలని మచిలీపట్నం మండల వ్యవసాయ శాఖాధికారి జి వి శివప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వీఏఏలు పాల్గొన్నారు.

జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్

ప్రజాశక్తి-ఘంటసాల : జిల్లా వ్యాప్తంగా వివిధ మండల విద్యా కార్యాలయాలలో పనిచేసే ఎంఐఎస్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మెసెంజర్లు, పిటిఐలు గత రెండు నెలలుగా జీతాలు రాక అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొకినాల కృష్ణ పేర్కొన్నారు. గురువారం ఘంటసాలలో ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్ఏ బడ్జెట్ నుంచి ప్రతి నెల జీతాలు చెల్లిస్తారని, కానీ ఎస్ఎస్ఏ అధికారుల నిర్లక్ష్యం కారణంగా 2 నెలల నుంచి జీతాలు చెల్లించటం లేదన్నారు. దీంతో వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎస్ఏ అధికారులు వెంటనే స్పందించి జీతాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : విద్యార్థులు చేసిన ప్రాజెక్టులకు గుర్తింపుగా జిల్లా స్థాయి వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమం (ఈఎండిపి) ఎక్స్పోలో స్థానిక ఎంజేపివిపిబిసిడబ్ల్యుఆర్ స్కూల్ (బాలికలు) విద్యార్థినులు చేసిన ప్రొటెక్షన్ మాస్క్ ఎంపిక అయ్యిందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. అనిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈఎండిపిలో భాగంగా సమస్య పరిష్కార పరిశోధన ప్రాజెక్టుల్లో విద్యార్థులు తమ పాఠశాల పరిసరాల్లో సమస్యలను గుర్తించటం, పరిష్కార దశలను అవగాహన చేసుకోవడం, విశ్లేషించే విధానాన్ని నేర్చుకొని, సమస్య పరిష్కార దశలో పయనించాలి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈఎండిపికు ఫెసిలిటేటర్ బిఎస్‌వి నవీనను అభినందించామని తెలిపారు. యస్వీఈఆర్టీ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి ప్రోత్సాహకంగా పంపించిన సర్టిఫికేటును, గురువారం పాఠశాలకు వచ్చిన జిల్లా మేనేజర్ జె భాను కిరణ్ చేతుల మీదుగా నవీనకు అందించారన్నారు. ప్రాజెక్ట్ చూసి జిల్లా మేనేజర్ విద్యార్థులను అభినందించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కులనిర్మూలనకు అంబేద్కర్ కృషి

- నోబుల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఎర్నెస్ట్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా), మచిలీపట్నంరూరల్ : స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రధాన పాత్రను నిర్వహించడమే కాక, మనదేశంలో అస్పృశ్యతా నివారణకు, కుల నిర్మూలన, ఛాందస భావాలకు, మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా తన జీవితాంతం కృషి చేసిన మహావ్యక్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని నోబుల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్. ఎర్నెస్ట్ కొనియాడారు. బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని, "ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ " యూనియన్ మచిలీపట్నం డివిజన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయంలో బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నోబెల్ కళాశాల ప్రిన్సిపాల్ యస్. ఎర్నెస్ట్, మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలలో ప్రభుత్వరంగ సంస్థల ప్రాధాన్యతను సోదాహ రణంగా వివరించారు. ఎల్ఐసి వద్ధితీరును ప్రశంసించారు. అంబేద్కర్ నాయకత్వం వహించిన అనేక పోరాటాలను, ఉద్యమాలను, వాటి స్ఫూర్తిని గురించి వివరించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఎల్ ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.పి. రామకృష్ణ అంబేద్కర్ గురించి వివరించారు. ఐసిఇయు ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి ప్రభుత్వ విధానాలకు పెరుగుతున్న ప్రతిఘటన, పోరాటాల నేపథ్యంలో బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది న్యాయన్నారు. కె.వి.వి.యస్. జిల్లా కార్యదర్శి సిహెచ్. రాజేష్ ప్రసంగిస్తూ, రాజ్యాంగ పరిరక్షణకు సమిష్టిగా సంఘటిత మవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిఇయు నాయకులు జె. సుధాకర్, టి. చంద్రపాల్, వి.ఆర్.ఎన్. ఠాగూర్, వై. స్వామినాథ్, సిఐటియు కార్యదర్శి సి హెచ్ జయరావు తదితరులు పాల్గొని సందేశాలిచ్చారు. ఐసిఇయు నాయకులు, ఎల్ఐసి బ్రాంచీ-1, బ్రాంచి-2 మరియు డివిజనల్ ఆఫీస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-గన్నవరం(ఉంగుటూరు) : ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామ సచివాలయం నందు ఈబిసి నేస్తం సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి వి.సరోజినీ మాట్లాడుతూ మేనిఫెస్టోలో పెట్టకపోయినా అగ్రవర్ణాలకు చెందిన పేద మహిళలకు వైఎస్సార్ ఈజీసీ నేస్తం పథకం ద్వారా ఏటా రూ. 15,000 అందిస్తుండడం గొప్పవిషయమన్నారు. ఈసందర్భంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్ర పటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఒ జి.ఎస్.వి శేషగిరిరావు, గ్రామ సర్పంచ్ లాం దిబోరా, ఉప సర్పంచ్ .శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - తిరువూరు : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన కమిటీని ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కళాశాలలో గురువా రం ఎస్ఎఫ్ఐ జనరల్ బాడీ సమావే శం జరిగింది. ఈసందర్భంగా కమిటీ కార్యదర్శిగా ఎ.గణేష్, అధ్యక్షుడుగా ఇడుపులపాటి అజేయ్, ఉపాధ్యక్షులు గా జి.శిరీష, కె.రాహుల్, బి.రాంబాబు, సహాయ కార్యదర్శులుగా కె.శి వనాగ రాజు, కె.అఖిల్, టి.రాము, కమిటీ సభ్యులుగా షాబనా, ఎం.సుష్మత, వెంక టలక్ష్మి, నాగేంద్ర,ఎం.హర్ష, రేణుక, మెర్సీ, బి.నా గలక్ష్మి, పి.అనూష, నాగ లక్ష్మి, నాగమణి, దివ్య, కిషోర్, శివ ఎన్నికయ్యారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమే శ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ లో విద్యా రంగానికి ఎక్కువ నిధులు కేటాయించాలని, విద్యారంగ అభివ ద్ధికి ప్రభుత్వం కషి చేయాలన్నారు. తిరువూరు నియోజకవర్గ పరిధిలో నాడు - నేడు ద్వారా ప్రభుత్వ పాఠ శాలలను, కళాశాలలను అభివద్ధి చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న జగనన్న విద్యాది వేన, వసతి దీవెన బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కష్ణ యూనివర్సిటీ పరిధిలో జరుగు తున్న సెమిస్టర్ పరీక్షలు సకాలంలో నిర్వహించాలని, క్యాలెండర్ ఆధారం గా ఫలితాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పరీక్ష పేపర్ వ్యాల్యూయేషన్ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. సంక్షేమ హాస్టల్లో సరైన సదుపాయాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కళాశాల హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. కొన్ని కళాశాల లు ప్రభుత్వం ఇవ్వకుండా ఫీజుల చె ల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి తీసు కొస్తున్నారని ఇలాంటి కళాశాలపై వి ద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు బి.వెం కటేశ్వరరావు, అధ్యాపకులు దుర్గాప్ర సాద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ

'మిషన్ వాత్సల్య'పై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం నూతనముగా ప్రవేశపెట్టిన "మిషన్ వాత్సల్య" పదకం పై వర్క్ షాప్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి టిఎస్ జయచంద్ర అధ్యక్షతన జరిగింది. 'మిషన్ వాత్సల్య' విధివిధానాలు, మహిళా పోలీసులు, అంగన్వాడి సూపర్ వైజర్లు, అంగన్‌వాడి టీచర్‌ల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సీఐపీఒ భార్గవి, ఎసిడిపిఒ శివనాగమణి, ఈఓపిఆర్‌డి ఇంచార్జ్ కె.వి. సుబ్బారావు, అంగన్‌వాడి సూపర్ వైజర్లు, మహిళా పోలీసులు, అంగణవాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు ప్రాంత అభివృద్ధికి 'కంచి' కృషి

ప్రజాశక్తి -తిరువూరు : యాభై నాలుగేళ్ళ రాజకీయ జీవితం లో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని తిరువూరు ప్రాంత అభివద్ధికి కంచి రామారావు ఎంతో కషి చేశారని కాం గ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. తిరువూరులోని రాజీవ్ భవనంలో రా మారావు సంతాప సభ లక్ష్మిదాసు అ ధ్యక్షతన గురువారం జరిగింది. నాయ కులు, కార్యకర్తలు కంచి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈసందర్భంగా నాయకు లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పాటు సీనియర్ నాయ కులుగా పనిచేసి ఉమ్మడి కష్ణా జిల్లాలో పార్టీ అభివద్ధికి ఎనలేని కషి చేశా రన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పా ర్టీ మండల అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివా సరావు, మాజీ సర్పంచ్ ఉయ్యూరు అన సూయ, నాయకులు బొడ్డు ప్రకాశరా వు, జీవన్ బాబు, చక్రాల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కర్లపాటి శ్రీదేవి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం హెచ్ఐవి బాధిత పిల్లలకు పౌష్టికాహారాన్ని (పోస్టర్ కేర్) అందజేసినట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్లపాటి మాట్లాడుతూ ప్రస్తుతం ఐదువేల రూపాయల విలువైన ఆహార సామాగ్రిని ఐదుగురు బాలలకు అందజేస్తున్నామని తెలిపారు. పుట్టినరోజులు, పెళ్లి రోజులు సేవా కార్యక్రమాలతో జరుపుకునే వారు తమ ట్రస్ట్ రూపొందించిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రేయస్సు సిబ్బంది కోటేశ్వరరావు, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

నందిగామలో రాష్ట్ర స్థాయి కబడ్డీపోటీలు

ప్రజాశక్తి -నందిగామ : భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నందిగామపట్టణంలో గత రెండు రోజులుగా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. స్నేహా క్లబ్,దళిత చైతన్య వేదిక ఆధ్వర్యంలో జరుగుత్ను కబడ్డీపోటీలను నందిగామ ఎంఎల్ఏ మొండితోక జగన్‌మోహనరావు, ఎంఎల్సి మొండితోక అరుణ్‌కుమార్‌లు గురువారం రాత్రి తిలకించారు. క్రీడాకారులు పెద్ద సంఖ్యలో వచ్చి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో దళిత చైతన్య వేదిక కన్వీనర్ కన్నెకంటి సజ్జనరావు, స్నేహా క్లబ్ కన్వీనర్ పెసరమల్లి శేఖర్‌బాబు పాల్గొన్నారు.రిఫరీలుగా జక్కులూరి రవి, గురునాథం తదితరులు వ్యవహరించారు. గురురాత్రి పోద్దు పోయేంత వరకు కబడ్డీ పోటీలు ఫ్లడ్‌లైట్ల వెలుగులలో ఉత్సాహ భరితంగా జరిగాయి.

విజేతలను అభినందిస్తున్న ఎంఎల్‌సి అరుణ్‌కుమార్

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

- ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి-నందిగామ : పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎంఎల్సి కె.ఎస్.లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి నందిగామ యుటిఎఫ్ కార్యాలయంలో స్టడీ సర్కిల్ జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఎంఎల్సి లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సిపిఎ ఎస్ పెన్షన్ విధానం రద్దుచేసి ఓల్డు పెన్షన్ విధానంను తక్షణమే అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారినికి ఇచ్చిన హమీలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సంజీవరెడ్డి, ఎన్‌టిఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు, నాయకులు పిఎస్ హర్‌నాథ్‌రెడ్డి, కె.లక్ష్మీనారాయణ, గంగరాజు,చిన్నం నరసింహారావు, రామారావు ,విజయలక్ష్మీ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి కె. ఎస్.లక్ష్మణరావు

పన్నుల వసూలు కేంద్రాన్ని పునరుద్ధరించాలి : టిడిపి

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ లో ప్రధాన గ్రామమై, విద్యుత్ సబ్ స్టేషన్ కేంద్రమైన నున్న లో విద్యుత్ పన్నుల వసూలు కేంద్రాన్ని వెంటనే పునరుద్దరించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దండు సుబ్రహ్మణ్య రాజు డిమాండ్ చేశారు. పక్షం రోజులు గా స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద వసూలు కేంద్రం అందుబాటులో లేక నానా అవస్థలు పడుతున్నారని డిఇఇ హరిబాబు కు వినతి పత్రాన్ని అందజేశారు. నున్న విద్యుత్ సబ్ స్టేషన్‌కు డిఇఇ. గురువారం వచ్చిన సందర్భంగా రాజు కలసి సమస్య ను వివరించారు.సచివాలయం లో బిల్లు లు చేస్తుంటే, వారు సర్వీస్ చార్జ్‌లు అదనంగా తీసుకుం టున్నారని, దీనివల్ల వినియోగదారునికి భారం పడుతోద న్నారు. పరిసర పది గ్రామాలకు కేంద్రమైన నున్న లో విద్యుత్ పన్నుల వసూ లు కేంద్రాన్ని యుద్ధప్రాతిపదికన తెరవాలని కోరారు.

విజేతలకు బహుమతులు అందజేత

బహుమతులతో విజేతలు

ప్రజాశక్తి-మైలవరం నేటి యువత చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలి అని జి కొండూరు ఎస్సై ఆర్ ధర్మరాజు, డాక్టర్ దినేష్ రెడ్డిలు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 11, 12 తేదీలలో జి కొండూరు మండల స్థాయిలో వాలీబాల్ వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి గురువారం సాయంత్రం బహుమ తులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి అన్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణం లో ఆటలు కొనసాగాలని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. గొప్ప వారి జీవిత చరిత్రలను చదివి వారి ఆశయానికి అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కే. ప్రసన్న, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు సంగీత సురేష్ , వివేకానంద స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : ఈ నెల 14 నుండి 26వ తేదీ వరకు మోడీ ప్రజావేదిక విధానాలపై సిపిఐ సిపిఎం తలపెట్టిన ఉమ్మడి పోరాటంలో భాగంగా ప్రచార పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వ విధానాలను ఖండించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నగర కార్యదర్శి వర్గ సభ్యుడు కె.వి భాస్కర్ రావులి పిలుపునిచ్చారు. స్థానిక 58 వ డివిజన్లో వ్యాపార కూడళ్ళలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎన్ లక్ష్మీనారాయణ, టి బ్రహ్మాజీ, బి లోకేష్ బాబు, సిహెచ్ గురవయ్య, పి నాగరాజు పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడాకారునికి చేయూత

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధి లోని పాత నాగులూరు గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారుడు పి. హ్యాపీ నోయల్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుజ్జుల కోటిరెడ్డి చేయూతనందించారు. ఆ క్రీడాకారునికి ఆర్థిక సహా యంతో పాటు క్రీడా దుస్తులు, వాలీబాల్ కిట్టు మొదలైనవి అందజేయటమే కాకుండా ఇంకా తన వంతు సహకారం అందిస్తామని కోటిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ మూడు ముంతల గంగరాజు, నాగరాజు, శివనాగరాజు, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడరూరల్ : విజయవాడ - నూజివీడు ఆర్ అండ్ బి మార్గం లోగల నున్న లో వేసవిలో ప్రజలకు అందుబాటులో మంచినీటి ని ఉంచాలన్న లక్ష్యం తో స్థానిక పిఎసిఎస్ చలివేంద్రంను ఏర్పాటు చేసినట్లు సొసైటీ చైర్మన్ పొలారెడ్డి చంద్రరెడ్డి తెలిపారు. రాష్ట్ర హైవేగా ఉన్న ఈ మార్గం లో వేలాది మంది ప్రజలు వివిధ ప్రాంతాలకు వెళు తుంటారని, వారందరికీ మంచినీటికి ఏలాంటి ఇబ్బందులు పడ కుండా ఈ కేంద్రం ద్వారా నీటిని అందించనున్నా మన్నారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి, సొసైటీ డైరక్టర్ భీమవరపు ముత్తారెడ్డి, సొసైటీ సిఇఓ రమేష్,ఎంపిటీసి. పొలారెడ్డి ప్రసాదరెడ్డి,మాజీ నీటి సంఘ అధ్యక్షులు భీమవరపు సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మున్సిపల్ వర్కర్ల మస్తరు సమయంలో హాజరైన పురపాలక సంఘ పారిశుద్ధ్య కార్మికులతో మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర గురువారం సమావేశం నిర్వహించారు. పట్టణం నందు పారిశుద్ధ్య నిర్వహణపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు చేపట్టవలసినదిగా శానిటరీ ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు. పారిశుద్ధ్య వర్కర్లు మీ సచివాలయ శానిటరీ సెక్రెటరీ లేదా మేస్త్రీ పురమాయించిన పనులను తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఇంటిటికి రోజు వారి చెత్త సేకరణ, కాలువలు పూడిక తీయుట మొదలగు పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలనీ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ నాగ మల్లేశ్వర రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థిక వృద్ధికి ప్రత్యేక కార్యక్రమం

టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

పేదల ఆర్థిక వృద్ధికి ప్రత్యేక కార్యక్రమం రూపొందిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. తొలుత మే 28 నాటికి అమలు ఎన్‌టిఆర్ పుట్టిన నిమ్మకూరు పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తామన్నారు. టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు



చంద్రబాబును సత్కరిస్తున్న గ్రామస్తులు

స్వగ్రామం కృష్ణాజిల్లా పామర్రు మండలం నిమ్మకూరులో గురువారం ఆయన శత జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కుటుంబం ఆర్థిక స్థితిగతులను పరిగణలోకి తీసుకుని అత్యల్ప ఆదాయం వస్తున్న కుటుంబాలను గుర్తిస్తామన్నారు. ఆ కుటుంబాలను గ్రామాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న వారు దత్తత తీసుకుని, ఆయా కుటుంబాల్లో పిల్లల విద్యకు తోడ్పాటు అందించడంతో పాటు, ఆదాయాన్ని పెంచడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో గ్రామాలు దత్తత ఇచ్చిన తరహాలోనే ఈ విధానం ముందుకు తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ఎన్‌టిఆర్ పేరుతో కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఎన్‌టిఆర్ మెమోరియల్ ట్రస్టును ఆయన కుమార్తె భువనేశ్వరి, ఎన్‌టిఆర్ భార్య బసవతారకం పేరుతో కేన్సర్ ఆస్పత్రిని ఆయన కుమారుడు బాలకృష్ణ నిర్వహిస్తున్నారని అన్నారు. ఆయన పుట్టిన నిమ్మకూరును లోకేష్ దత్తత తీసుకుని అభివృద్ధి చేశారన్నారు. ఎన్టీఆర్ పుట్టిన గడ్డపై అందరూ సంతోషంగా ఉండాలనేదే తన ఉద్దేశమని, ఈ నేపథ్యంలోనే నిమ్మకూరుకు భెల్ కంపెనీని తీసుకువచ్చామని అన్నారు. ఇది పూర్తయ్యాక వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. తెలుగు ప్రజలకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎన్‌టిఆర్ గడ్డపై ప్రతిజ్ఞ పూనుతునట్లు చెప్పారు. టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నాయుడు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు, టిడిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణ, టిడిపి అవనిగడ్డ నియోజకవర్గ ఇన్చార్జి మండలి బుద్ధ ప్రసాద్ తదితరులు మాట్లాడారు.

చంద్రబాబుకు నూతన దుస్తుల బహూకరణ

నిమ్మకూరు గ్రామస్తులతో చంద్రన్న ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ, మనుమరాలు నందమూరి సుహాసిని అత్తింటి తరుపున చంద్రబాబుకు నూతన వస్త్రాలు బహూకరించి సన్మానించారు. ఆ తర్వాత గ్రామస్తులు సైతం చంద్రబాబును సత్కరించారు. గ్రామ సర్పంచ్ పడమట శ్రీనివాస్, వార్డు సభ్యులతోపాటు గ్రామస్తులు అనగాని మురళి, డెక్కా వీరాంజనేయులు తదితరులు చంద్రబాబుకు పౌరసన్మానం చేశారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత : ఉప్పాల

ప్రజాశక్తి-మోపిదేవి

అవనిగడ్డ నియోజకవర్గ ప్రజల గుండెల్లో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల వెన్నంటి ఉంటున్నారని ప్రజలు పూర్తిగా విశ్వసిస్తున్నారని కృష్ణాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం గ్రామ సచివాలయం వద్ద

కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పాల హారిక, సింహాద్రి రమేష్‌బాబు

గురువారం గ్రామ సచివాలయాల మోపిదేవి మండల కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పాల హారిక, శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, రైతు విభాగం జోనల్ ఇన్చార్జి కడవకొల్లు నరసింహారావు, ఉప్పాల రాము లు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ వాలంటీర్లు, గృహ సారథులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గ్రామస్తులకు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమ ఉద్దేశాలు వివరించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ గ్రామ సచివాలయాల కన్వీనర్ మద్ది వెంకటనారాయణ, సర్పంచ్ కోసూరు అనూష, ఎంపీటీసీ సభ్యులు సనకా వెంకట రాజేష్ బాబు, నాగాయతిప్ప సర్పంచ్ గరికపాటి వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్ పర్సన్ గరికపాటి గోవింద రాజులు, రావి రాంప్రసాద్, జిల్లా పార్టీ సంయుక్త కార్యదర్శి మోర్ల శ్రీనివాసరావు, మండల బీసీ సెల్ కన్వీనర్ రాజులపాటి నాగేశ్వరరావు, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ మత్తి వెంకట సత్యనారాయణ, లింగం జగదీష్ కుమార్, గ్రామ పార్టీ కన్వీనర్ గరికపాటి రేణుకయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు బహుజన సాహిత్య అకాడమీ అవార్డుల ప్రధానం

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరు పట్టణంలో బహుజన సాహిత్య అకాడమీ 3వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కాన్ఫరెన్స్, అవార్డుల (2023) ప్రధాన కార్యక్రమం శుక్రవారం సాయంత్రం 5 గంటలకు స్థానిక బైపాస్ రోడ్ లోని అయ్యప్ప స్వామి గుడి సమీపంలోని గ్రీన్ ల్యాండ్ రిసార్ట్స్ ఆవరణలో సర్దార్ గౌతు లచ్చన్న సభా ప్రాంగణంగా నామకరణం చేసిన వేదికపై సభా కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సేన రాష్ట్ర అధ్యక్షులు శౌరి రాజు మాట్లాడుతూ బహుజన సాహిత్య అకాడమీ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి, బి.ఎస్.ఏ. స్టేట్ కాన్ఫరెన్స్, అవార్డుల వేదికలోరాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు జంపాన శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మోపిదేవి

మండల కేంద్రమైన మోపిదేవిలోని శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ

పూజల్లో హారిక దంపతులు

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ చైర్పన్ ఉప్పాల హారిక, రాము దంపతులు దర్శించుకున్నారు. నాగపుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి వారిని దర్శించుకొనగా, ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గల నాగవల్లి వృక్షం వద్ద హారిక, రాము దంపతులు ముడుపులు చెల్లించుకున్నారు. ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు వారికి స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేసి ఆలయ మర్యాదలతో సత్కరించారు. అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, రైతు విభాగం జోనల్ ఇన్చార్జి కడవకల్లు నరసింహారావు లు చైర్మన్ తో పాటు ఉన్నారు.కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

'కొడాలి నానికి రాజకీయ భిక్ష పెట్టాం : నందమూరి రామకృష్ణ

ప్రజాశక్తి-పెదపారుపూడి

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానిని పోషించింది... రాజకీయ భిక్ష పెట్టిందే నందమూరి వంశమని ఆయన గుర్తుంచుకోవాలని ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఆయన ఎన్టీఆర్ స్వగ్రామం కష్ణాజిల్లా పామర్రు మండలం నిమ్మకూరు వచ్చారు. ఈ

నిమ్మకూరులో

సందర్భంగా మీడియా ప్రతినిధులు ఎన్టీఆర్ కుటుంబ సభ్యులకు చంద్రబాబునాయుడు అన్యాయం చేశారని కొడాలి నాని పదే పదే అంటున్నారని ప్రస్తావించగా ఎవరు ఎవరిని మోసం చేశారో అతని ఆత్మసాక్షిని అడిగితే తెలుస్తుందని, తెలుగుదేశం పార్టీని వాడుకుని అతడే నందమూరి కుటుంబాన్ని మోసం చేశాడని బదులిచ్చారు. ఎన్టీఆర్ మనుమరాలు, నందమూరి హరికృష్ణ తనయ నందమూరి సుహాసిని మాట్లాడుతూ నిమ్మకూరు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆదపడుచు వచ్చిందని అందరూ గౌరవిస్తున్నారన్నారు. తాత నందమూరి తారకరామారావు తెలుగు వారికి గుర్తింపు తీసుకొచ్చిన మహనీయుడన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు రామకష్ణ, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు వర్ల కుమార్‌రాజా, ఇతర పెద్దలు నివాళులర్పించారు.

భారీగా తరలి వచ్చిన మహిళలు

గుడివాడ : మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు గుడివాడలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి గురువారం పర్యటించారు. మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. గుడివాడ నియోజవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకుడు ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము నేతృత్వం వహించారు. స్థానిక నెహూచౌక్‌లో అత్యధిక సంఖ్యలో మహిళలు చంద్రబాబు కోసం బారులు తీరారు.

చంద్రబాబుకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-పెదపారుపూడి

తెదేపా అధినేత చంద్రబాబుకు గుడివాడ నియోజకవర్గంలో ఘన స్వాగతం లభించింది. రామనపూడి వద్ద గుడివాడ నియోజకవర్గంలోకి చంద్రబాబు రోడ్ షో ప్రవేశించగా.. సరిహద్దు వద్ద ఆయనకు రావి వెంకటేశ్వరరావు, వెనిగండ్ల రాము, పిన్నమనేని వెంకటేశ్వరరావు ఇతర నేతలు ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు రోడ్ షోకు జనం పోటెత్తారు. పార్టీ శ్రేణులు భారీ ద్విచక్రవాహన ర్యాలీతో రోడ్‌షోను అనుసరించారు. దీంతో గుడివాడ వీధులు పసుపుమయంగా మారాయి. అడుగడుగునా జన నీరాజనాల మధ్య చంద్రబాబుకు హారతులు, గజమాలలు, పూలతో ప్రజలు ఘనస్వాగతం పలికారు. వర్ల కుమార్‌రాజా ఆధ్వర్యంలో చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మని ముక్కు రాంబాబు, నాయకులు కలపాల కిషోర్, చందులూరి విజయశంకర్, తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో రోడ్‌షో

తోట్లవల్లూరులో మట్టి పరీక్ష వారోత్సవాలు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

మండల కేంద్రమైన తోట్ల వల్లూరులో గురువారం మట్టి పరీక్ష వారోత్సవాలు సందర్భంగా మండల స్థాయి వర్క్ షాప్ నిర్వహించారు. రైతు భరోసా కేంద్రం వద్ద మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానవన సహాయకులు హాజరయ్యారు. నేల ఆరోగ్యం, మట్టి నమూనాలు తీయటం ద్వారా రైతులకు కలుగు ఉపయోగాలు, మట్టి నమూనాలు తీసే విధానంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. మట్టి వారోత్సవాలు సందర్భంగా ఈ సంవత్సరం ప్రతి రైతు సాగు పొలంలో మట్టి నమూనా తీయటం జరుగుతుందని నమూనా తీసిన ప్రతి రైతుకు మట్టి ఆరోగ్యస్థితి కార్డులను అందిస్తామని వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. పొలంలో మట్టినమూనాలు సేకరించే విధానంపై సిబ్బందికి వివరించి మట్టి నమూనా సేకరించారు.

మాట్లాడుతున్న వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు

మొదటిపేజీ తరువాయి

వైసిపి సైకోలను చిత్తుగా ఓడించాలి

చేస్తానన్నారు. అమరావతి అంటే సిఎం జగన్‌కు ఏమాత్రం గిట్టడం లేదన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ఓడిపోవటంతో గాల్లో తిరిగే జగన్ భూమి మీద తిరుగుతున్నాడన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో వైసిపి తుడిచి పెట్టుకుపోవటం ఖాయమన్నారు. ఎన్‌టిఆర్ సొంత నియోజకవర్గం గుడివాడలో తులసి వనంలో గంజాయి మొక్క పుట్టిందన్నారు. కొడాలి నాని రౌడీయిజాన్ని ఇక సహించబోమనీ, బూతుల ఎమ్మెల్యేను ఈ సారి ఎన్నికల్లో గెలవనివ్వబోమన్నారు. నాలుగేళ్ల వైసిపి పాలనలో అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగిపోయాయన్నారు. బాదుడే, బాదుడేగా రాష్ట్రం ఉందన్నారు. వైసిపి పని అయిపోయిందన్నారు. ఈ రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. వైసిపి పోతే తప్ప మన బిడ్డలకు భవిష్యత్ లేదన్నారు. వైసిపి పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులివెందులలో కూడా టిడిపి జెండాను ఎగర వేయడంతో జగన్‌కు దిమ్మ తిరిగిందన్నారు. దేవుడు స్క్రిప్ట్ రాశాడనీ, జగన్ ఓడిపోవటం ఖాయమన్నారు. జగన్ ప్రజా ధనం దోచుకుని బొక్కింది రూ. 2 లక్షల కోట్లుని విమర్శించారు. జిల్లాలో ఇసుక ఎవరు బొక్కుతున్నారని ప్రశ్నించారు. కొత్తగా స్టిక్కర్‌ను పంపించావు, నీ స్టిక్కర్లను కుక్క కూడా నీ బొమ్మను సహించలేకపోయిందని విమర్శించారు. హైదరాబాద్‌ను తాను అభివృద్ధి చేశానన్నారు. ఇక్కడ ఒక బూతుల నాని ఉన్నాడనీ, ఇసుక ఎక్కడికి పోతుందో ఈ బుతుల నాని చెప్పాలని కోరారు. రాష్ట్రంలో భూములు, గనులు, లిక్కర్‌తో రూ.లక్షల కోట్లు మింగేశారన్నారు. రాష్ట్రంలో నాణ్యత లేని మద్యం అమ్ముతున్నారని విమర్శించారు. వేరే రాష్ట్రాల్లో ఉండే బ్రాండ్లు ఇక్కడ ఎందుకు దొరకడం లేదన్నారు. ఒక్క మద్యం లోనే జగన్ రూ.35 వేల కోట్లు కొట్టేశాడన్నారు. ఇక్కడ బూతుల మంత్రికి మూడు రాజధానులు కావాలంట. బయట రాష్ట్రాల వారు మీ రాజధాని ఏది అంటే మన దగ్గర సమాధానం లేదన్నారు. మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడారన్నారు. ఈ రోజు అందరూ జాబు కావాలి అంటే బాబు రావాలి అంటున్నారన్నారు. టిడ్కో గృహాలను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంపిణీచేస్తానన్నారు. తొలుత మాజీ ఎమ్మెల్యే రావి శోభనాద్రిచౌదరి చిత్రపటానికి చంద్రబాబు పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పలువురికి టిడిపి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. తొలుత గుడివాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకుడు వెనిగండ్ల రాములు సందేశం ఇచ్చారు. ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాసరావు (నాని), మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, పిన్నమనేని వెంకటేశ్వరరావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాజీ ఎంపి కొనకళ్ల నారాయణరావు, మాజీ ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, బూరగడ్డ వేదవ్యాసు, జలీల్‌ఖాన్‌తోపాటు వర్ల కుమార్‌రాజా, కాగిత కృష్ణప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడివాడలో ఉద్రిక్తత

బిఎస్ 6 ప్రమాణాలతో ఇసుజు వాహనాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ఇసుజు మోటార్స్ వాహనాలు బిఎస్ - ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించినట్లు సంస్థ ప్రతినిధి రాకేష్.కె ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్పటికపుడు అత్యాధునిక ఫీచర్లను అందించడంలో తమ సంస్థ ముందుంటుందని తెలిపారు. నూతన బీఎస్ 6 ఫేజ్ 2 ప్రమాణాలకు అనుగుణంగా వాహనాలను అందిస్తున్నామని తెలిపారు. తమ వాహనాలు మెరుగైన శైలి, భద్రత, సౌకర్యం, సమర్థత, కలిగి ఉంటాయని తెలిపారు.

ప్రచారభేరి పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఈ నెల 14 నుండి 26 వరకు నగరంలో జరుగుతున్న ప్రచారభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో 49, 54, 55 డివిజన్లో గురువారం ప్రచార పోస్టర్‌ను 50 డివిజన్ గొల్లపాలెం గట్టు సాయిబాబా గుడి సెంటర్ వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి, కార్పొరేటర్ బోయి సత్యబాబు, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు టి పైడయ్య, సిపిఎం పశ్చిమ నగర కార్యవర్గ సభ్యురాలు జి ఆదిలక్ష్మి, డివిజన్ కార్యదర్శులు జి బాల దుర్గారావు, రామకృష్ణ, పి రాము, ఎ రాము, జి సుబ్బారెడ్డి సిహెచ్ దుర్గారావు, వి స్వప్న, ఎల్ సాయి తదితరులు పాల్గొన్నారు. ప్రజావ్యతిరేక బిజెపిని సాగనంపుదాం, దేశాన్ని కాపాడుకుందాం అని సిపిఐ నగర నాయకురాలు పంచదార్ల దుర్గాంబ అన్నారు. గురువారం విద్యాధరపురం, ఉప్పలపాటి సుబ్బరాజు భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో

ప్రచారభేరి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుర్గాంబ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రతీ వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ 45వ డివిజన్ కార్యదర్శి ఉప్పలపాటి శివ ప్రసాదరావు, 44వ డివిజన్ కార్యదర్శి బుద్దే రాజా, సహాయ కార్యదర్శి జోసఫ్, రంగారావు, సిపిఎం నాయకులు కొండనాల శేషుమణి, విశాలాక్షి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో 'అన్ని మంచి శకునాలే'

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విజయవాడలో 'అన్ని మంచి శకునాలే' చిత్ర బృందం సందడి చేసింది. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్ర దర్శకులు నందినిరెడ్డి మాట్లాడుతూ కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమని, స్వప్న సినిమా బ్యానర్స్ లో అశ్విని దత్ నిర్మాతగా చిత్రం విడుదల కానుందని తెలిపారు. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ ఎంతో ఆహ్లాదంగా ఉండబోతుందన్నారు. చిత్రం మే 18న విడుదల కానున్నదని తెలిపారు. నటుడు సంతోష్ శోభన్ మాట్లాడుతూ స్వప్న బ్యానర్లో నటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాజేంద్రప్రసాద్, అల్లరి నరేష్ సినిమాలు చూస్తూ పెరిగానని, ఈ రోజు వారితో కలిసి నటించడం అంటే చాలా సంతోషంగా ఉందన్నారు. హీరోయిన్ మాళవిక నాయర్ మాట్లాడుతూ సీనియర్ నటుల నుంచి మొదటగా డిసిప్లిన్ నేర్చుకున్నానని, షావుకార్ జానకి అమ్మతో కలిసి నటించడం సంతోషంగా ఉందని అన్నారు.

దుర్గగుడి హుండీల ఆదాయం రూ.2.37 కోట్లు

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి హుండీల లెక్కింపు కార్యక్రమం గురువారం జరిగింది. 15 రోజులకు నగదు రూ. 2,37,61,948, బంగారం 528 గ్రాములు, వెండి 5.220 కిలోలు, ఆన్‌లైన్ హుండీ ద్వారా రూ.43,115 యాత్రికులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఇఒ భ్రమరాంబ, పాలకమండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, చింకా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వెండి కిరీటం విరాళం

దుర్గగుడికి గుడివాడకు చెందిన రాజేంద్ర కుమార్ జైన్ కుటుంబసభ్యులు అమ్మవారి అలంకారం నిమిత్తం 703 గ్రాములు బరువు గల వెండి కిరీటాన్ని ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఇఒ భ్రమరాంబని గురువారం కలిసి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుంబానికి అమ్మవారి దర్శనము కల్పించిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, సత్తయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నూతన సాంకేతికత ప్రజలకు మేలు చేయాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: నూతన సాంకేతిక పరిజ్ఞానం ప్రజలకు మేలు చేసినప్పుడే దానికి సార్థకత లభిస్తుందని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి పి లక్ష్మణస్వామి అన్నారు. ఆ కళాశాల ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో స్వేచ్ఛ సంస్థ సౌజన్యంతో మూడు రోజులు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. వర్క్‌షాప్ ముగింపును పురస్కరించుకొని గురువారం కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు తయారు చేసిన వివిధ నమూనాలతో ప్రదర్శనను నిర్వహించారు. ప్రదర్శనను ప్రారంభించిన పి లక్ష్మణస్వామి మాట్లాడుతూ విద్యార్థులు తమతమ రంగాలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ప్రజలకు మేలు చేసే నూతన ఆవిష్కరణలను తీసుకురావాలని సూచించారు. స్వేచ్ఛ సంస్థ ద్వారా విద్యార్థులకు మూడు రోజుల వర్క్‌షాప్ మంచి ఫలితాన్నిచ్చినట్లు పేర్కొన్నారు. స్వేచ్ఛ సంస్థ అధ్యక్షులు శ్రీపతి రాయ్ మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే వివిధ సాంకేతిక నమూనాలను విద్యార్థులు తయారు చేశారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: అన్ని దానాల్లో విద్యాదానం చాలా గొప్పదని, విద్యార్థుల చదువుకు పేదరికం అడ్డుకాకూడదని భావించి శుభమస్తు లైఫ్ సపోర్ట్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి పేదవిద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని సౌత్ సెంట్రల్ రైల్వే చీఫ్ వర్క్ షాప్ మేనేజర్ ఎస్.శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం రాయనపాడులో శుభమస్తు ఎలెన్స్ లైఫ్ సపోర్ట్ ఆధ్వర్యంలో బీ. ఫార్మసీ థర్డ్ ఇయర్ చదువుతున్న విద్యార్థికి చీఫ్ ఇంజనీర్ ఎస్.శ్రీనివాస్ చేతుల మీదుగా రూ.25వేల ఉపకార వేతనాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ విద్యార్థి యొక్క స్థితిగతులను, కుటుంబ నేపథ్యాన్ని తెలుసుకుని ఇబ్బందుల్లో ఉన్న బి.ఫార్మసీ విద్యార్థి మజ్జి ప్రజ్ఞును ఎంపిక చేసిన డాక్టర్ శ్రవణ్ కుమార్ టీంకు నా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఇలాంటి చక్కటి కార్యక్రమాలను మున్ముందు మరెన్నో చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.

బి.పి.మండల్ వర్ధంతి

ప్రజాశక్తి-విజయవాడ: బెజవాడ బార్ అసోసియేషన్ హాలులో బిపి మండల్ వర్ధంతి కార్యక్రమం గురువారం జరిగింది. ముందుగా అసోసియేషన్ సభ్యులు మండల్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంటు సుందర్ మాట్లాడుతూ బీసీల కోసం పోరాడిన నాయకుడు బిపి మండల్ అని అన్నారు. నేడు బీసీలు పొందుతున్న రిజర్వేషన్లు మండల్ కమిషన్ రిపోర్టు ద్వారా రూపొందాయన్నారు. 1978లో అప్పటి ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ బిపి మండల్‌ను రెండవ బిసి కమిషన్‌కు ఛైర్మన్‌గా నియమించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ శ్రీధర్, కోశాధికారి బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రోమా ఎలక్ట్రిక్ కార్యకలాపాలు విస్తరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

టాటా గ్రూప్‌కు చెందిన ఓమ్నీ ఛానెల్ ఎలక్ట్రానిక్స్ రిటైల్ క్రోమా రాష్ట్రంలో తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రణాళికలను సిద్ధం చేసినట్లు సంస్థ సీఈవో అభిజిత్ మిత్రా ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ కార్యకలాపాల విస్తరణలో భాగంగా విజయవాడ నగరంలో 11వ స్టోర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. క్రోమాలో 550కిపైగా బ్రాండ్లను 16వేల ఉత్పత్తులతో విక్రయిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ నగరంలో ఎనికేపాడు వద్ద, మనదపల్లె, ఒంగోలులో కూడా సంస్థ కార్యకలాపాలను ప్రారంభించినట్లు తెలిపారు.

ఇఫ్తార్ విందును జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-భవానీపురం: ఈనెల 17వ తేదీన సితార సెంటర్ లేబర్ కాలనీ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొను రాష్ట్రప్రభుత్వ ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ముస్లింసోదరులకు జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దీన్ ఆహ్వానం పలికారు. పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దీన్ నియోజకవర్గంలోని అన్ని మసీదుల్లో ఈ మేరకు విస్తృత ప్రచారం చేస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం మధ్యాహ్నం జుహర్ నమాజుకు 43వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీ లోని నూర్ -ఎ- ఇలాహి మసీదులో స్థానిక కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి తో కలిసి స్థానిక ముస్లిం సోదరులను ఇఫ్తార్ విందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆహ్వానించారు.

మహారాజశ్రీ నందిగామ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. No. 11/ 2016 in O.S. No. 421/2013
డిక్రీహోల్డర్
సామినేని వి.రామారావు ... డిహెచ్‌ఆర్
వర్సెస్
మేకపాటి వెంకటేశ్వర్లు వగైరాలు ... జెడిఆర్స్
జెడిఆర్ 3 : మేకపాటి దివ్య, తండ్రి : లేటు వెంకటేశ్వర్లు, డోర్ నెం. 32-137, అశోక్‌నగర్, నందిగామ - 521185.
పై నెంబరు ఇ.పి.లో మీ హాజరు నిమిత్తం ది. 20-4-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమందు పై కోర్టువారు తీర్మానించెదరు.
నందిగామ
ది. -4-2023
SP Jaffer
Advocate

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, AT AVANIGADDA
E.P. NO. 7/2022 IN O.S. NO. 142/2014
Between :
State Bank of India, Avanigadda
Main Branch, rep by its Branch Manager
Avanigadda ... D.Hr.
And
Maddi Murali Rao ... J.Dr.
To,
Maddi Murali Rao, S/o Subba Rao, Hindu, aged about 46 years, Properties, R/o, D.No. 1-456, 1st ward near Pragathi School, Avanigadda Village & Mandal.
పై నెంబరు ఇ.పి.లో మీకు under order 21 Rule 66 నోటీసు మీ హాజరు నిమిత్తం చివరిసారిగా ది. 24-04-2023 తేదీ నాటికి వాయిదా వున్నది.సదరు వాయిదా రోజున పై కోర్టులో ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గాని, మీ తరపు ప్లీడరుగారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు ఏమైనా వున్నయెడల కోర్టువారికి తెలియపర్చవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
(పై కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా: 24-04-2023
అవనిగడ్డ
తేది: 13-04-2023
ఇట్లు
సనకా రఘురామప్రసాద్, బి.కాం., బి.ఎల్., అడ్వకేట్, అవనిగడ్డ.
సెల్ : 99499 88835.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, తణుకు, ప॥గో॥జిల్లా వారి కోర్టులో
ఓ.యస్. నెం. 59/2022
బిట్వీన్:
Sri S.R.Mill, Tanuku, Rep. by Managing Partner, Karri Praveen -వాది
మరియు
M.N.M.Marketing Private Limited, Rep. by its Director/ Authorized Signatory, Manhar & Manhar, D.No. 27-16-58, 3rd Floor, Besant Road, Governor Pet, Vijayawada - 520002, Andhra Pradesh. -ప్రతివాది
వాది తరఫున దాఖలు చేసిన ప్రకటన
పై నెంబరు దావా, వాది మీ నుంచి రూ. 30,03,118/-లు ఖాతా బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా మీరు దావా సమన్సు అందుకొనకుండున్న, శ్రీ కోర్టు వారు మీకు పేపరు ప్రకటన ద్వారా దావా సమన్సు జారీ ఆర్డరు వేసినారు. కావున మీరు ది. 10-05-2023 ఉదయం 10.30 గం॥లకు పై కోర్టు ఎదుట హాజరు అవ్వని ఎడల మీ పరోక్షము నందు దావా తీర్మానం జరుగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
శ్రీ గోటేటి భాస్కరమూర్తి
శ్రీ గోటేటి సత్య వెంకట వరప్రసాద్
తణుకు అడ్వకేట్స్, తణుకు, ప॥గో॥జిల్లా
ది.04-04-2023 సెల్: 9390018122

ఆర్టీసీలో హెవీ వెహికల్ శిక్షణకు దరఖాస్తులు: డిఎం పెద్దిరాజు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

ఏపిఎస్ఆర్టీసి మచిలీపట్టణం డిపోలోని హెవీ వెహికల్ ట్రైనింగ్ కళాశాలలో హెవీ వెహికల్ శిక్షణ, లైసెన్స్ కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు డిపో మేనేజర్ టి.పెద్దిరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డిపోలోని హెవీ వెహికల్ ట్రైనింగ్ కళాశాలలో నిరుద్యోగ యువతకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా డ్రైవింగ్ శిక్షణా కళాశాల ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా, అగ్నిమాపక శాఖ, కార్పొరేషన్లు, వివిధ శాఖల సహకారంతో ఇప్పటివరకు 15 బ్యాచ్‌లలో 246 మందికి శిక్షణ ఇచ్చామన్నారు. ట్రాన్స్‌పోర్ట్ శాఖ నుండి హెవీ లైసెన్స్‌లు అందించామన్నారు.

ప్రస్తుతం ఆర్టీసీ డ్రైవర్ డ్రైవింగ్ స్కూలులో శిక్షణ పొందిన 16వ బ్యాచ్ నుండి 15 మంది శిక్షణ పొందారని తెలిపారు. 17వ బ్యాచ్ హెవీ వెహికల్ ట్రైనింగ్ శిక్షణా తరగతులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఆసక్తిగల అభ్యర్థులు పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. హెవీ వెహికల్ డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణ కొరకు ఎనిమిదవ తరగతి పాస్, ఎల్ఎంవి లైసెన్సు ఒక సంవత్సరం, సీనియారిటీ కలిగిన అభ్యర్థులు రూ.23,600 ఫీజు బందరు డిపోలో చెల్లించి హెవీ డ్రైవర్ శిక్షణ పొందొచ్చునని తెలిపారు. మరింత సమాచారం కోసం డిపో మేనేజర్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

రహదారులను ఆధునీకరించాలి : జనసేన

దీక్షల్లో పాల్గొన్న జనసేన నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ-కోడూరు ప్రధాన రహదారి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని కోరుతూ అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నుండి ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు గురువారం కూడా కొనసాగాయి. రెండో రోజు దీక్షలో అవనిగడ్డ మండల జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ టెండర్లు పూర్తయి పనులు ప్రారంభించే సమయంలో దీక్షలు చేయడం హాస్యాస్పందంగా ఉందని వైసీపీ నాయకులు విమర్శలు చేయటం సరికాదన్నారు. గడచిన ఏడు సంవత్సరాల నుండి రహదారి దెబ్బతిని వాహన చోదకులు నరకయాతన అనుభవిస్తుంటే టెండర్లు పూర్తయితే ప్రజలకు ఎందుకు బహిరంగపరచలేదని నిలదీశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంజూరు చేసిన రూ.35 కోట్లకు టెండర్లు పూర్తి అయినా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంజూరు చేసిన రూ.20 కోట్లకు టెండర్లుపైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో అబద్ధం చెప్పామని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. రోడ్డు పనులు ప్రారంభించే వరకు వివిధ రూపాల్లో నిరసనలు కొనసాగిస్తుంటామని హెచ్చరించారు. బోదమూడి గ్రామ సర్పంచ్ బచ్చు బేబీ, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కమిటీ కార్యదర్శి లంకె యుగంధర్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా లీగల్ ప్రధాన కార్యదర్శి వాసు నాంచారయ్యానాయుడు, కమిటీ సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు పోషణపు రత్న గోపాల్, ఎంపిటిసి సభ్యులు బొప్పన భాను, కటికల వసంత్, పార్టీ నాయకులు బాదర్ల లోలాక్షుడు, కమతం నరేష్, తుంగల నరేష్, కోసూరి అవినాష్, గుగ్గిలం అనిల్, కమ్మిలి సాయి భార్గవ, బొప్పన పృథ్వీ, గౌస్ కాటమ, బచ్చు ప్రశాంత్, రాజనాల వీరబాబు, తోట ఆంజనేయులు, మహిళలు పాల్గొన్నారు. మచిలీపట్నం పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు దీక్షలను పర్యవేక్షించారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ

పెనమలూరు : దేవినేని ఆర్మీ ఆధ్వర్యంలో పెనమలూరు మండలం గోసాల గ్రామంలోని కోనేరు వృద్ధుల ఆశ్రమంలో ముచ్చు ప్రభాకరరావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి మధుమాల, వారి కూతురు అల్లుడు పెద్ది రాజీవ్, దివ్య, రావి

దుస్తులు పంపిణీచేస్తున్న ప్రతినిధులు

సురేష్‌బాబుల సహకారంతో నిత్యావసర సరుకులు, పాలు, గుడ్డులు, బియ్యం, కూరగాయలు, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా లయన్ ఇంజనీర్ రావి.సురేష్ బాబు వృద్ధులతో మాట్లాడి వారి ఆరోగ్యం, యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రావి రాజేష్, కోనేరు బుజ్జి, కోనేరుసాంబయ్య, కాసరనేని మురళి, రావి వెంకటేశ్వరరావు(బారు వెంకటేశ్వరరావు), వణుకూరు శ్రీహరిబాబు, కోనేరు బ్రదర్స్, గోసాల రావి బ్రదర్స్, వణుకూరు లయన్స్ క్లబ్ విజయవాడ రూరల్ అధ్యక్షులు జాస్తి శ్రీనివాసరావు, సెక్రటరీ కోమటి. కిరణ్ కుమార్, గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

మహిళా పథకంలో చేరిన సింహాద్రి పద్మ, తాడేపల్లి సువర్ణలకు సత్కారం

మహిళల కోసం పోస్టల్ శాఖ ప్రత్యేక పథకం

అవనిగడ్డ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మహిళల అభ్యున్నతికి నారీశక్తిలో భాగంగా పోస్టల్ శాఖ కొత్త పథకాన్ని ప్రవేశపెట్టినట్లు హెడ్ పోస్ట్ మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు తెలిపారు. గురువారం హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం మహిళలకు మాత్రమే వర్తించే ఈ పథకం రెండు సంవత్సరాల గడువు మాత్రమే ఉంటుందన్నారు. రూ.2 లక్షలు వరకూ చెల్లిస్తే అధిక వడ్డీతో తిరిగి సంస్థ చెల్లిస్తుందని వివరించారు. అంబేద్కర్‌కు నివాళిగా ఈ స్కీమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళల అభ్యున్నతి ద్వారా సమాజం అని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అంబేద్కర్ చెప్పిన మాటలు నిజమవుతాయన్నారు ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు, కవయిత్రి సింహాద్రి పద్మ, హిందీ ఉపాధ్యాయురాలు తాడేపల్లి సువర్ణ రూ.2 లక్షలు చొప్పున చెల్లించి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహిళ సమ్మన్ సేవింగ్ సర్టిఫికెట్స్ తొలుత స్వీకరించారు. డిప్యూటీ పోస్ట్‌మాస్టర్ మంగమ్మ, పోస్టల్ సిబ్బంది రంగనాయకులు, నాగరాజు, చైనీ, అశోక్ గుప్తా పాల్గొన్నారు.

రోడ్లు, డ్రెయినేజీల సమస్యలపై వినతి

గుడ్లవల్లేరు : దీర్ఘకాలంగా డ్రైనేజీ, రోడ్లు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామనిఉన్నతాధికారులకు మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ఒకటో వార్డు జేమ్స్ పేట వాసులు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఆ వార్డులో డ్రైనేజీ వ్యవస్థలేక పోవడంతో మురుగునీరు రోడ్లపై నిలిచిపోయి రోడ్లు ధ్వంసం కావడమే కాక, మంచినీటి బావుల నీరు కలుషితం

వినతిపత్రాన్ని అందజేస్తున్న నివాశితులు

అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. మురుగునీటి కారణంగా అంటువ్యాధులు ప్రభలుతున్నాయని తెలిపారు. దీనిపై గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.జె.ఎల్.నరసింహారావుకు గురువారం బాధితులు సమస్యలను వివరించగా దానికి ఆయన స్పందించి రెండు రోజుల్లో మార్కింగ్ చేసి డ్రైనేజీ ఏర్పాటుకు, అంతర్గత రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోర్రు కోటేశ్వరరావు, పెయ్యల సురేష్ బాబు, సాతులూరు కిషోర్, కోనాల బాలాజీ, వర్రే జార్జి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం, సిపిఐ ప్రచార భేరి వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-యంత్రాంగం

మోడీని గద్దె దింపుదాం..దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సిపిఎం, సిపిఐల ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 30వ తేదీ వరకూ వరకు జరగనున్న ప్రచార భేరికి సంబంధించిన వాల్‌పోస్టర్లలో ఆయా పార్టీల కార్యాలయాల్లో గురువారంనాడు నాయకులు ఆవిష్కరించారు. **కలెక్టరేట్ (కృష్ణా) :** మోడీని గద్దె దింపుదాం..దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సిపిఐ ,సిపిఎంల ఆధ్వర్యంలో ఈనెల 14

మచిలీపట్నంలో

గన్నవరంలో

నుంచి 30వ తేదీ వరకూ నిర్వహించే ప్రచార భేరికి సంబంధించి స్థానిక సీపీఐ కార్యాలయంలో గోడపత్రికను ఆవిష్కరించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నియంతృత్వ పాలనకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని పట్టణాల్లోనూ, జిల్లాల్లోనూ, మండలాల్లోనూ కరపత్రాలు, వాల్ పోస్టర్ల ఆవిష్కరణలు, సభలు సమావేశాలు, బైక్ ర్యాలీలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలనీ, ఈ ప్రచార భేరిని జయప్రదం చేయాలని ఉభయ కమ్యూనిస్టు పార్టీల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి టి.తాతయ్య, నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, సిపిఎం పట్టణ కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, యర్రంశెట్టి ఈశ్వరరావు, కొడాలి శర్మ, మోదమూడి నాగరాజు, ఒడుగు రత్నకుమారి, తూరక హనుమంతరావు, సిహెచ్ జయరావు, సిహెచ్ రాజేశ్వరరావు, ఎండి యూనస్ తదితరులు ఉన్నారు. **గన్నవరం** : దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతి పౌరుడు గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఈనెల 14 నుండి 30 వరకు బిజెపి నుండి దేశాన్ని కాపాడుకోవాలని వామపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార భేరిని జయప్రదం చేయాలని కోరుతూ గన్నవరం మండల స్థాయి విస్తత సమావేశం జరిగింది. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద. బీజేపీని సాగనంపాలని అన్నారు. దేశాన్ని కాపాడుకుందామని ఏప్రిల్ 14 నుంచి 30 వరకు సీపీఎం, సిపిఐ అధ్వర్యంలో జరిగే ప్రచారభేరిని మండలంలో జయప్రదం చేయాలని కోరారు. ఈనెల 23న గన్నవరం పట్టణంలో జరిగే బహిరంగ సభలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలు పాల్గొనేలా కృషిచేయాలని కోరారు. ఈ సభలో సిపిఎం జాతీయ నేత బీవీ రాఘవులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఇతర పెద్దలు హాజరవుతారని తెలిపారు. సిపిఎం గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ మోదీ, అమిత్ షా నాయకత్వంలో బీజేపీ-ఆర్ఎస్ఎస్ కూటమి ప్రజల మధ్య మత విద్వేష చిచ్చు రాజేస్తోందని విమర్శించారు. సిపిఎం నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, పిల్లి మహేష్, బెజవాడ తాతబ్బాయి, కళ్ళం రాంబాబు, కైలేసు దాసు పాల్గొన్నారు. **గుడివాడ :** కేంద్రం ఎపికి ఇస్తానాన్న ప్రతేక హోదాను, విభజన హామీ, పోలవరం నిర్మాణ పనులు అమలు చేయాలని సిపిఐ జిల్లా ఇన్‌చార్జి తాతయ్య, సహాయ కార్యదర్శి అడ్డాల ప్రసాద్, గుడివాడ ఏరియా కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ప్రచార భేరి గోడపత్రికను అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి మతోన్మాద, కార్పొరేట్ అనుకూల, ప్రయివేటీకరణ విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంల నాయకులు సిహెచ్ సత్యనారాయణ గుడిపూడి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో

నేడు దళితుల ర్యాలీ

గన్నవరం (హనుమాన్‌జంక్షన్): ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు వీరాబత్తిని అమల దాసు ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు బాపులపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు కేసరపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయటంతో ర్యాలీ ముగుస్తుందని తెలిపారు.

15న జాబ్‌మేళా

కలెక్టరేట్ (మచిలీపట్నం) : జిల్లా ఉపాధి కార్యాలయం, రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, సీడాప్ ఆధ్వర్యంలో ఈనెల 15న జాబ్ మేళా విజయవాడ ప్రభుత్వ ఐటిఐ కళాఇశాల ఆవరణలో (రమేష్ ఆసుపత్రిరోడ్డు)లో ఉదయం 10 గంటలకు జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి డాక్టర్ పి.వి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్ ప్లస్ ఫార్మసీ, ఫార్మసిస్ట్ (విజయవాడ)లో 15, సి.ఎస్.ఏ /వేర్, హౌస్ అసిస్టెంట్స్, ఆడిట్ అసిస్టెంట్స్ 5 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల, అర్హతలున్న అభ్యర్థులు తమ పేర్లను www.ncs.gov.in లో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

యువత క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

జి.కొండూరు ఎస్ఐ ఆర్.ధర్మరాజు

ప్రజాశక్తి-జి.కొండూరు: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 11,12 తేదీల్లో జి.కొండూరు మండల స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.ధర్మరాజు, డాక్టర్ దినేష్ రెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న, డివైఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్. నాగేశ్వరావు పాల్గొన్నారు.జి.కొండూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.ధర్మరాజు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ యువత క్రీడల ద్వారా వద్ధిలోకి రావాలని స్నేహపూరిత వాతావరణంలో ఆటలు ఆడాలని మద్యానికి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని చదువు ద్వారా ఉన్నత స్థితికి రావాలని కోరారు .అదేవిధంగా ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గారి జీవిత చరిత్రను చదివి వారి ఆశయాలు అనుగుణంగా పనిచేయాలని మహనీయులను స్మరించుకోవటం మన బాధ్యతని తెలియజేశారు. డాక్టర్ ఎస్.దినేష్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్న మాట్లాడుతూ నేటి యువత 20 నిమిషాల పాటు శారీరక శ్రమ చేయాలని తద్వారా పది సంవత్సరాలు లైఫ్ వ్యాల్డిటిని పెంచుకొని మద్యానికి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి క్రీడల పట్ల అంకితభావంతో ఉండి గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలో మాణిక్యాల వల్లే క్రీడాకారులుగా తయారవ్వాలని ఈ సందర్భంగా కోరారు. వాలీబాల్ టోర్నమెంట్ ప్రథమ బహుమతి అంబేద్కర్ యూత్ వెల్లటూరు 5000/రూ ప్రైజ్ మనీ, షీల్డ్స్, సర్టిఫికెట్స్ అందుకున్నారు. ద్వితీయ బహుమతి జి.కొండూరు కె.పి యూత్ 3000/రూ ప్రైజ్ మనీ, షీల్డ్స్, సర్టిఫికెట్స్ అందుకున్నారు. తతీయ బహుమతి కందులపాడు టీమ్ 2000/రూ ప్రైజ్ మనీ, సర్టిఫికెట్స్ అందుకున్నారు అదేవిధంగా అంబేద్కర్ జీవిత చరిత్రపై వ్యాసరచన, డ్రాయింగ్ విజేతలకు షీల్డ్స్,సర్టిఫికెట్స్ ముఖ్య అతిథులు చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు సంగీత సురేష్, వివేకానంద స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ యమ్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాషన్, ఇంటీరియర్ డిజైనింగ్‌కు ఉజ్వల భవిష్యత్తు : సమన

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఫ్యాషన్ డిజైనింగు రంగాన్ని ఎంచుకున్న మహిళలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సమన విద్యాసంస్థల అధినేత సమన మూసవి పెర్కొన్నారు. గురవారం సమన ఫ్యాషన్ విద్య సంస్థల ప్రాంగణములో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమె ఇటివల ఫ్యాషన్ రంగంలో కోర్సులను పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫ్యాషన్ రంగాన్ని ఉపాధిగా ఎంచుకుంటున్న వారికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఫ్యాషన్ విద్యను అభ్యసించే వారు బహు కొద్దికాలంలోనే ఉపాధిని పొందుతున్నారన్నారు. విజయవాడలో మొట్టమొదటిసారిగా ఏర్పాటయిన సమన విద్యాసంస్థలు దేశ వ్యాప్తంగా విస్తరిస్తూ ఉన్నామన్నారు. పేరుగాంచిన విశ్వవిద్యాలయాలతో సమన సంస్థలు భాగస్వామిగా వుంటుందని అన్నారు. దీనితో విద్యార్థులకు ఫాషన్ కోర్సులు పూర్తవ్వగానే ఉపాధి అవకశాలు తలపు తడుతున్నాయన్నారు. కోవిడ్ ఉపద్రవంలో చిక్కుకుపోయిన ఫ్యాషన్ రంగం ప్రస్తుతం కోలుకుంటోంది అన్నారు. ఆన్లైన్ షాపింగులకు వినియోగదారులు ఎక్కువమంది మొగ్గుచూపడం ఫాషన్ డిజైనర్లకు వరంగా మారిందన్నారు. అద్భుతమైన ప్రతిభాపాటవాలకు ఇప్పుడు తగిన గుర్తింపు లభించిందన్నారు. విద్యార్థులు లాంగుటెర్మ్ కోర్సులను వదిలెసి ఫాషన్ డిజైనింగ్ వంటి కోర్సులను చదవటానికి ఇష్టపడ్తున్నారన్నారు. చదువుతూనే ఉపాధి లభిస్తున్న ఫాషన్ డిజైన్, ఇంటిరీయర్ డిజైన్లకు యువత, గహిణులు ఇప్పుడు ఆకర్షశితులవుతున్నారన్నారు. ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు ఉన్న ప్రధాన్యతను గుర్తించి ఉపాధికి మార్గాలు సుగమం అవుతున్నాయన్నారు.

15న ఎడ్యుకేషన్ ఫెయిర్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విజయవాడ యస్.ఐ, యు.కె అధ్వర్యంలో ఈ నెల 15 వ తేదీన బందర్ రోడ్ లోని పార్చున్ మురళీ పార్కు హోటల్‌లో ఏడ్యుకేషన్ పెయిర్ నిర్వహిస్తూ

నట్లు విజయవాడ బ్రాంచ్ మేనేజర్ రాజేంద్ర తెలిపారు. గురువారం ఉదయం నగరంలోని సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫెయిర్‌లో యుకెలోని అతి పెద్ద అంతర్జాతీయ యునివర్సిటీలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ ఫెయిర్‌లో పాల్గొనే విద్యార్థులు ఎటువంటి ఫీజులు చెల్లించ వలసిన అవసరం లేదన్నారు. మరిన్ని వివరాల కోసం 8977522961 నెంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

మానవ అక్రమ రవాణాపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ: మానవ అక్రమ రవాణా, సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరాల నియంత్రణపై స్థానిక ఆర్టీసి జోనల్ కళాశాలలోని మహిళా సిబ్బందికి భవానీపురం పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పోక్సో యాక్ట్, డైయల్ 100, 112 , దిశ యాప్ వలన కలిగే ఉపయోగాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం తదితర అంశాలపై దిశా సబ్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో ఆర్టీసి మహిళా సిబ్బందికి అవగాహన కల్పించారు. దీంతో పాటు నున్న పోలీస్ స్టేషన్ పరిధిలోని చెరువు సెంటర్, కోటకట్టు సెంటర్ ఏరియాలో కూడా ఈ కార్యక్రమం జరిగింది. చేరువ వాహనం ద్వారా పైన తెలిపిన వాటితో పాటు చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాలపై అవగాహన కల్పించారు. నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై చిన్న చిన్న వీడియోల రూపంలోఎల్ఇడి స్క్రీన్ పై ప్రదర్శించి అవగాహన కల్పించారు.

మే 5న 'ఉగ్రం' విడుదల

విజయవాడలో సినీ యూనిట్ సందడి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: కామెడీ పాత్రలతో తెలుగు ప్రేక్షకులను అలరించి ఉగ్రం సినిమాతో పోలీస్ పాత్రలో కొత్తగా మే 5న ప్రేక్షకుల ముందుకు వస్తున్నానని సినీనటుడు అల్లరి నరేష్ తెలిపారు. నగరంలోని ఒక హోటల్లో ఉగ్రం చిత్ర యూనిట్ గురువారం విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుడికి ఒక సమస్య వస్తే పోలీసులు దగ్గరికి వస్తాడనీ, అదే పోలీస్‌కు ఒక సమస్య వస్తే ఎక్కడికి వెళ్తాడు అనే కథతో రూపొందించిన చిత్రం ఉగ్రం అని అన్నారు. ఇప్పటివరకు 59 చిత్రాల్లో నటించినట్లు తెలిపారు. దర్శకుడు విజయ్ తనలో ఉన్న కొత్త కోణాన్ని ఈ చిత్రం ద్వారా ప్రేక్షకులకు చూపించనున్నాడన్నారు. హైదరాబాద్‌లో సుమారు 70 రోజుల పాటు రాత్రి సమయంలో షూటింగ్ చేశామని బడ్జెట్‌కు ఎక్కడా వెనకాడకుండా ఈ చిత్రాన్ని నిర్మించడం జరిగిందని అన్నారు. దర్శకుడు విజయ్ కనకమెడల మాట్లాడుతూ నాంది చిత్రం తర్వాత సేమ్ యూనిట్‌తో ఉగ్రం చిత్రాన్ని నిర్మించానని తెలిపారు. నాంది సినిమాలాగానే ఉగ్రం చిత్రానికి కూడా మొదటిసారి విజయవాడ నుంచి ప్రమోషన్స్ స్టార్ట్ చేశామన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ పాకాల మాట్లాడుతూ మా కాంబినేషన్లో వచ్చిన నాంది సినిమా సూపర్ హిట్ అయింది. మరలా సేమ్ టీం తో వర్క్ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ చిత్రంలో నరేష్ నేచురల్ గా నటించారు. ఈ సమావేశంలో హీరోయిన్ మర్నా పాల్గొన్నారు.

17న రాష్ట్ర ప్రభుత్వ ఇఫ్తార్ విందు

- హాజరుకానున్న సిఎం జగన్
- డిప్యూటీ సియం అంజాద్ బాషా

ప్రజాశక్తి-విజయవాడ

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ తరుపున ముస్లీమ్ సోదరులకు ఈ నెల 17వ తేదీన ఏర్పాటు చేయనున్న ఇఫ్తార్ విందుకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరు కానున్నారని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్ బాషా తెలిపారు. విద్యాదరపురం బైపాస్ రోడ్డులోని స్టేడియంలో నిర్వహించనున్న ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో కలిసి గురువారం కలెక్టర్ విడిది కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15 వేల మంది ఇఫ్తార్ విందుకు హాజరయ్యే అవకాశం ఉందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. సాయంత్రం ఐదు గంటల నుండి ఇఫ్తార్ విందు కార్యక్రమాలు ప్రారంభం అవుతాయన్నారు. సమావేశంలో సబ్ కలెక్టర్ అదితి సింగ్, శాసనమండలి సభ్యులు తలశిల రఘురామ్, యండి రూహుల్లా, రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాష్ట్ర ప్రోటోకాల్ డైరెక్టర్ యం బాలసుబ్రమణ్యం రెడ్డి, కాపు కార్పొరేషన్ చైర్మన్ ఆడపాశేషు, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'జలియన్‌వాలా బాగ్'

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: జలియన్ వాలా బాగ్ సంస్మరణఱ దినోత్సవం సందర్భంగా నగరంలోని ఎం.జి.రోడ్డు శరత్ చంద్ర ఐఎఎస్ అకాదమి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని తెలియచేసేందుగాను గురువాకం కళాశాల ఆవరణలో ' జలియన్‌వాలాబాగ్' నృత్య నాటకం రూపకాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జలియన్‌వాలా బాగ్ సంఘటనను గుర్తుచేస్తూ విద్యార్థులు చేసిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. దేశం కోసం ప్రాణాలర్పించిన ప్రతి ఒక్కరినీ నివాళు లు అర్పించే విధంగా విద్యార్థులు ప్రదర్శనలో చేసి చూపించారు. ఈసందర్భంగా శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమి మేనేజింగ్ డైరెక్టర్ తోట శరత్ చంద్ర మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాట విధానాన్ని రౌలత్ చట్టం, జలియన్‌వాలాబాగ్ ఉదంతం మొత్తం మార్చివేశాయన్నారు. ఈసన్నివేశాల వలన గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించారని అన్నారు. ముఖ్యంగా నేటి

విద్యార్థులు భావి భారత పౌరులనే ఉద్దేశంతో విద్యార్థుల్లో దేశ భక్తికి పెంపొందించడం కోసం, స్వాతంత్ర్య పోరాట విలువలను, స్వాతంత్ర్య సరమయోధుల త్యాగాలను తెలియచేసేందుకు ఈనాటక రూపకాన్ని తమ విద్యార్థులు ప్రదర్శించారని తెలిపారు. తమ సంస్థ ఐఎఎస్ కోచింగ్‌తో పాటు సాంఘిక, సాంస్కృతి, సామాజిక అంశాలు,క్రీడల పట్ల విద్యార్థులను ప్రోత్సహించాలనే ప్రదాన ఉద్దేశంతోనే ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విహార యాత్రకు ఆర్‌టిసి స్పెషల్ సర్వీసు

ప్రజాశక్తి-విజయవాడ: ఎపిఎస్ఆర్‌టిసి విజయవాడ డిపో వారిచే ఏర్పాటు చేస్తున్న విహార యాత్రా స్పెషల్ సర్వీసులను సద్వినియోగం చేసుకొని, ఆర్టీసి సంస్థను ఆదరించాలని ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారవాణా అధికారి (ఆర్ఎం) యంవై దానం కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రతి శనివారం, వారాంతపు సెలవు రోజుల్లో ప్రయాణికుల సదుపాయం కోసం విహార యాత్ర స్పెషల్ సర్వీసులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా విజయవాడ డిపో నుంచి లంబసింగి, వంజంగి (పాడేరు), అరకు వ్యాలీ, బొర్రా కేవ్స్‌కు సూపర్ లగ్జరీ బస్సును నడపబడుతుందన్నారు. ఈ బస్సు ఈ నెల 22న విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ నుంచి రాత్రి పది గంటలకు బయల్దేరి 24న ఉదయం తిరిగి ఆరు గంటలకు చేరుతుందన్నారు. ఈ సర్వీసుకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించబడిందన్నారు. లంగసింగి, తంజంగి రిజర్వాయర్, వంజంగి (పాడేరు), మత్స్య గుండం, అరకు ట్రైబల్ మ్యూజియం, అరకు పద్మాపురం గార్డెన్స్, అనంతగిరి కాఫీ ప్లాంటేషన్స్, గాలికొండా వ్యూ పాయింట్, బొర్రా కేవ్స్, టైడాదా జంగల్ బెల్స్ వంటి విహార యాత్రా ప్రదేశాలు సందర్శించవచ్చని తెలిపారు. బస్సు ఛార్జీ ఒక్కొక్కరికీ రూ. 2 వేలు అవుతుందన్నారు. మరిన్ని వివరాల కోసం సమీప డిపో మేనేజర్ కానీ, సమీప బస్‌స్టేషన్‌లో కానీ సంప్రదించాలని కోరారు.

నేడూ విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు : ఎస్ఇ

ప్రజాశక్తి-విజయవాడ: శుక్రవారం సెలవు రోజు అయినప్పటికీ జిల్లాలోని అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లోని విద్యుత్ బిల్లులు వసూలు కేంద్రాలు యదావిధిగా పని చేస్తాయని ఎపిసిపిడిసిఎల్ విజయవాడ ఆపరేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఎస్ఇ) ఎ మురళిమోహన్ పేర్కొన్నారు. ఈ సదావకాశాన్ని వినియోగించుకొని సకాలంలో బిల్లులు చెల్లించి, సంస్థ అభివృద్ధికి సహకరించాలని ఎస్ఇ కోరారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.